TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

## తెలంగాణ రిసోర్స్ సెంటర్ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 30.11.2013, శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **'తెలంగాణ ఏర్పాటు సందర్భంలో – చట్టం మరియు సాంస్కృతిక పునర్నిర్మాణం'** అనే అంశంపై 98'వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలుగా డా॥ కె. నాగేశ్వర్, ఎమ్ఎల్‌సి, మరియు ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జర్నలిజం, ఉస్మానియా యూనివర్సిటీ, శ్రీ ఎ.కె. గోయల్, రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు అగ్రికల్చరల్ ప్రొడక్షన్ కమీషనర్, ఎమ్. వేదకుమార్, ఛైర్మన్, తెలంగాణ రిసోర్స్ సెంటర్., తదితరులు వక్తలుగా పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంలో రోజుకోవార్త వస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి నుంచి మొదలుకొని సీమాంధ్ర నాయకులు ఏదో విధంగా అయోమయ పరిస్థితిని తెస్తున్న సందర్భంలో వాస్తవంగా పార్లమెంట్ మరియు రాష్ట్ర అసెంబ్లీలో రాజ్యాంగపరంగా ఏ విధంగా జరగాల్సి ఉన్నది అనే విషయాన్ని మరియు ఈరోజు ప్రధానంగా జరుగుతున్న వివాదం హైద్రాబాద్ రాజధానిపై ఈ వారం చర్చ జరిగింది.

ఈ నగరం ఒక అద్భుత సాంస్కృతిక సమ్మేళనం. ఈ నగరం మొత్తం భారతదేశ సంస్కృతికి ప్రతిబింబం. అనేక భాషలు, సంస్కృతులు మిళితమై ఉన్నాయి. ఈ నగరం అసఫ్‌జాయిల కాలం, నిజాం కాలంలో ఎంతో అభివృద్ధి చెందింది. తెలంగాణలో ప్రతి కట్టడం సంస్కృతికి నిలయం. హైద్రాబాద్ సంస్కృతిని, చారిత్రక కట్టడాలను పరిపూర్ణంగా రక్షించుకోవాలి. ఈ 60 సం॥లలో హైద్రాబాద్ సేవారంగంలో అభివృద్ధి చెందింది కానీ ఉత్పత్తికి సంబంధించిన రంగాలలో పూర్తిగా విధ్వంసం అయ్యింది. కాబట్టి రేపటి తెలంఘాణలో ఉత్పత్తి ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలి. అదేవిధంగా విద్యారంగం కూడా రేపటి తెలంగాణలో పాఠ్యాంశాలు, కోర్సులు పూర్తిగా ఉత్పత్తి ఆధారమైన విద్యా విధానం ఉండాలి. అని శ్రీ ఎ.కె. గోయల్ తెలిపారు.

రాజ్యాంగపరమైన అనేక అంశాలు రోజూ వార్తలుగా వస్తున్నాయి. ఎవరు ఏం మాట్లాడినా మొదటి పేజీలో వేస్తారు. ఒక ఆయన పార్లమెంట్‌లో పెట్టిన బిల్లును అసెంబ్లీలో ఓడిస్తాం అంటారు. అది ఎట్లా సాధ్యం అనేది చూసుకోవాలి. రాజ్యాంగపరంగా ఆర్టికల్ 371డి అడ్డుకాదు అని హైకోర్టు తీర్పు ఇస్తే అది మొదటి పేజీలో రాకుండా చివరి పేజీలో వస్తాయి. ఏది వాస్తవం అనేది అయోమయం. క్యాబినెట్ ఒక ముసాయిదాను రాష్ట్రపతికి పంపిస్తుంది. రాష్ట్రపతి లోక్‌సభ, రాజ్యసభలకు పంపుతారు. వాటి ఆమోదంతో రాష్ట్రపతి రాష్ట్రపతి రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తారు. దీనిలో మొత్తంగా రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి అధికారం కేంద్రానికి ఉంటుంది. రాష్ట్రానికి సంబంధిత ముసాయిదా బిల్లుపై తమ అభిప్రాయాలను చెప్పే అధికారం మాత్రమే రాష్ట్ర అసెంబ్లీకి ఉంటుంది. ముఖ్యమంత్రి ఆపుతాడు అనడంలో ఏమాత్రం అడ్డుకోలేదు. ఎందుకంటే స్పీకర్ ముసాయిదాను చదివి దానిపై వచ్చిన అన్ని అభిప్రాయాలను రాష్ట్రపతికి పంపిస్తాడు, పార్లమెంట్ నిర్ణయం ప్రధానంగా ఉంటుంది.అనేక వివాదాలలో కోర్టులు తీర్పు ఇచ్చినపుడు శాసన సభ అభిప్రాయాలు తీసుకోవడం అంటే దాన్నిబట్టి నిర్ణయం తీసుకుని వాటిని ఆమోదించాల్సిన అవసరం లేదు. ఒకవేళ శాసన సభ పరిమిత సమయంలో తమ అభిప్రాయాలను చెప్పకపోతే పార్లమెంట్ తన పని తాను చేసుకుపోవచ్చు. కాబట్టి అనవసర అనుమానాలు, అయోమయాలు అవసరం లేదు. అని డా॥ కె. నాగేశ్వర్, ఎమ్ఎల్‌సి, చాలా స్పష్టంగా వివరించారు.

ఈ చర్చా కార్యక్రమం అనంతరం జనాబ్ సలాఉద్దీన్ నయర్ బృదం వారిచే "తెలంగాణ సాంస్కృతిక కవి సమ్మేళనం"(తెలంగానే కీ తెహజీబ్ (ఎ ముషాయిరా) కార్యక్రమం జరిగింది. ఈ కవి సమ్మేళనంలో 12మంది కవులు **Sallauddin Nayar, Rayeem Aktar, Nepal Sing Varma, Dr. Rahee, Dr. Saleem Abedi, Dr. Mosin Jalgani, Ravoof Khabir, Dr. Farook Shakeel, Kamil Hyderabadi, Jagjeevanlal Asthana Saheb, Sadulla Shabeer, Saleem Sahul** తదితరులు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**

**కో-ఆర్డినేటర్, టిఆర్‌సి**